# ఆపరేషన్ స్మైల్ - XII లో 105 మంది చిన్నారులకు విముక్తి పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన,తప్పిపోయిన చిన్నారుల గుర్తింపు లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ -12 ద్వారా 105 మంది చిన్నారులకు విముక్తి కల్పించామని, 29 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. 2026 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించిన పన్నెండోవ 'ఆపరేషన్ స్మైల్' కార్యక్రమంలో నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, ఏసీపీ సాంబరాజు, యాంటీ హుమెన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో పోలీసు, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం,కార్మిక, విద్య, ఆరోగ్య శాఖలు,చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, ఎన్జీవో అధికారులు పాల్గొన్నారని తెలిపారు. బాలకార్మికులు, చిన్నారుల దుర్భర స్థితిలో..


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం | 3 | ఫిబ్రవరి | 2026 | పేజీలు :7


# పదేళ్లు పత్తాలేరు. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా?

## - పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?

## మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!

## - ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!

**పాలేరు ఆర్.సి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :**

ఏదులాపురం మున్సిపాలిటీ : "పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా? అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

**గాలి మోటార్ల నాయకులకు. గల్లీ కష్టాలేం తెలుసు?**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

**ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్!**

"మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు ..

7లో



# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

### - జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూలి, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా ...

వివరాలు 7లో

# ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వెంటనే చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## - కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రజల దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం నుండి డి. సుజాత ఉపాధి కొరకు స్వీపర్ పోస్ట్ ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని..

వివరాలు 7లో

# రబీ సీజన్ ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**- యూరియా పంపిణీ పకడ్బందీగా చేయాలి**
**- జిల్లా అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
రబీ సీజన్ ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో రబీ ధాన్య సేకరణ, యూరియా పంపిణీ, మునిసిపల్ ఎన్నికలు,జిల్లా అధికారుల హాజరు లపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి, రబీ సీజన్ దిగుబడి అంచనాలకు తగ్గట్టు కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టికి పెట్టుకొని,సమస్యలను అధిగమించాలన్నారు. గత ధాన్య సేకరణలో ఎదురైన సమస్యలు,సమస్యలు అధిగమించడానికి పరిష్కార చర్యలతో సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. మిల్లర్లకు కొనుగోలుపై ముందే అవగాహన కల్పించాలని,సమస్యలుంటే ముందుగానే పరిష్కరించాలని అన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అన్నారు.యూరియా పంపిణీ వంద శాతం యాప్ ద్వారా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు యూరియా పంపిణీ పై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.యూరియా నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరత ఉంటే ముందస్తుగానే తెలపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ స్టాఫ్ శిక్షణ కు ఏర్పాట్లు చేయాలన్నారు. సిబ్బంది ఎన్నికల విధుల మినహాయింపుకు అధికారులు సిఫారసు చేస్తే, ప్రత్యామ్నాయ సిబ్బందిని, ఆయా అధికారులే సూచించాలన్నారు.కేబుల్ బ్రిడ్జి నిర్మాణంతో షాపులు కోల్పోయిన వారితో మాట్లాడి, స్థలం గుర్తించి, ఒక స్ట్రీట్ వెండర్ జోన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. దానవాయిగూడెం బాలికల సాంఘీక సంక్షేమ హాస్టల్ వరదల్లో దెబ్బతినగా, వసతుల కల్పన కు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ప్రతిపాదిత అన్ని పనులు పూర్తి అయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంఓఎంబి లో మిగులు పాఠశాలల పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా అధికారులు తమ క్షేత్ర పర్యటనలు కొనసాగించాలన్నారు.పాఠశాల,హాస్టళ్ల సందర్శన,భోజన నాణ్యత పరిశీలన, పురోగతి లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత పనుల పర్యవేక్షణ,ధాన్య కొనుగోలు పర్యవేక్షణ లు చేయాలన్నారు. అధికారుల క్షేత్ర సందర్శనల సమీక్ష చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. సిబ్బంది హాజరు మెరుగవ్వాలన్నారు. అధికారులు సిబ్బంది హాజరుపై సమీక్షించాలన్నారు. అనుమతి లేని గైర్హాజారుపై చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం కేంద్ర ప్రభుత్వం నుండి సరఫరా అయిన హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే పరికరాన్ని కలెక్టర్ ప్రారంభించి, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించారు.ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రామారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందునాయక్,డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా టిబి నియంత్రణ అధికారి డా.సుబ్బారావు, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు**

**సత్తుపల్లి ఫిబ్రవరి02 (ప్రజా జ్యోతి) :**

ఈనెల 12వ తేదీ జరిగే సార్వత్రికి సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు కార్మిక వర్గాన్ని కోరారు కార్మికులు, రైతులు, ఉద్యోగులు, ప్రజలంతా ఐక్యంగా నిలబడి తమ హక్కుల సాధన కోసం పోరాడాల్సిన అవసరం నేటి పరిస్థితుల్లో అత్యంత కీలకంగా మారింది. కేంద్ర-- రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల కార్మిక వర్గాలు,రైతాంగం, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ధరల పెరుగుదల, నిరుద్యోగం, కార్మిక హక్కుల హరణ, రైతాంగ సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఈ పరిస్థితులకు నిరసనగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న



సార్వత్రిక సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలి.కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజాసంఘాలు ఈ సమ్మెలో భాగస్వాములై ఐక్య ఉద్యమాన్ని ముందుకు

ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలిక పోగు సర్వేశ్వరరావు పాల్గొన్నారు

# వికసిత్ భారత్ పేరుతో పేదల కు మొండి చేయి

## ధనికుల ఆస్తులు రెట్టింపు చేసే బడ్జెట్ పిసిసి మెంబర్ మహ్మద్ జావేద్ ఆరోపణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
స్థానిక కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ అనే పేరుతో పేదల కు మొండి చేయి చూపి ధనికుల ఆస్తులను రెట్టింపు చేసేలా ఉందని పీసీసీ మెంబర్ మహమ్మద్ జావేద్ విమర్శించారు.బడ్జెట్ ప్రధానంగా మౌలిక సదుపాయాలు రక్షణ మూలధన వ్యయాలపై దృష్టి సారించడంతోపాటు పన్నుల పెంపులు (సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్స్ టాక్స్ వంటివి) ఉండడంతో దీనివల్ల సామాన్యులకు ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పన్ను భారం పెంచిన మధ్యతరగతి రైతులకు నిరాశే మిగిల్చిందని అన్నారు. రైతు సాయం పీఎం కిసాన్ నిధిని కూడా పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి సరైన



ప్రాధాన్యత కల్పించకపోవడం ఘోర అన్యాయమని ఆయన మండిపడ్డారు.సాగునీటి,రహదారివిద్య, వైద్య రంగాలకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన ప్రాజెక్టులకు కేంద్ర బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సహకార ఫెడరలిజం స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం రాష్ట్ర అభివృద్ధిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని ఆరోపించారు.ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతోందని హెచ్చరించారు.తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్ర హక్కుల విషయంలో మౌనంగా ఉన్న బీజేపీ ఎంపీలు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడకపోవడం సిగ్గుచేటని జావీద్ వ్యాఖ్యానించారు.

## ప్రజాజ్యోతి క్యాలెండరు ఆవిష్కరణ



**వేంసూరు జనవరి 2 ప్రజాజ్యోతి :**
వేంసూరు మండలంలో ప్రజాజ్యోతి క్యాలెండరును ప్రజాప్రతినిధులు చేతులు మీదగా ఆవిష్కరణ చేసిన వేంసూర్ మండల ప్రజాజ్యోతి విలేకర్ బోయ ప్రసాద్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూరపాటి నాని బొంతు మోహనరావు, మందపాటి శ్రీధర్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు మందపాటి మహేశ్వర రెడ్డి, మందపాటి వెంకటరెడ్డి భరణిపాడు సర్పంచ్ పరసా ప్రసాదరావు ఉపసర్పంచ్ లక్ష్మి మాజీ సర్పంచ్ బోయయేసు మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రజాదరణే మా ఆయుధం... ప్రజలే మా బలం... మంగతాయారు

**చేసిన సేవా కార్యక్రమాలే... విజయానికి బాటలు గెలిపించండి ప్రజాసేవకు అంకితం అవుతాను... బి.ఆర్.ఎస్ అభ్యర్థి మానుకోట మంగతాయారు**



**సత్తుపల్లి ఫిబ్రవరి02(ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 2వ వార్డ్ అభ్యర్థిగా మాధురి మధు వారి సతీమణి మానుకోట మంగతాయారు బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం మేరకు గెలుపు దిశలో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. ఇప్పటికే ఇంటింటికి తిరుగుతూ,డోర్ టు డోర్ ప్రచారం చేస్తూ, ప్రతి ఒక్కరిని కలుసుకొని రాజకీయ అవకాశం వచ్చింది కాబట్టి,మీరంతా ఆశీర్వదించి ఒక్కసారి గెలిపిస్తే రెండవ వార్డ్ అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని ప్రచారం సాగించారు. సోమవారం ప్రచారాన్ని ప్రారంభిస్తూ ప్రతి ఒక్కరిని కలుసుకొని వారి ఆశీర్వాదాలు తీసుకుంటూ, వార్డ్ మొత్తం కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరం నుండి అనేక దేవాలయాలకు చైర్మన్ పదవి చేస్తూ,అన్నదాన కార్యక్రమాలు,గణపతి విగ్రహాల ఉచిత పంపిణీలు, లైన్స్ క్లబ్ తరపున నేత్రదానం చేయటం,ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలకు సేవ చేస్తూ ఉంటున్నామని, అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో రెండవ వార్డు తరఫున పోటీ చేసేందుకు అధిష్టానం ఆకాశమిచ్చిందని,ఈ అవకాశాన్ని ప్రజలకు మరింత సేవ చేసేందుకు దగ్గర చేసిందని వార్డు ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి,సేవ చేసి, అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని, మీరు గెలిపించి ఆదరిస్తే ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా పరిపాలన అందిస్తానని తెలియజేశారు. వార్డు వాటర్ మహాశయులు ఆలోచించి మీ ఓటు హక్కును అభివృద్ధి చేసే వారికి వేసి అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు.

## పర్సా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి ఫిబ్రవరి02(ప్రజా జ్యోతి) :** పట్టణంలోని జవహర్ నగర్ లోని 13వ వార్డులో గల పర్సా పాండురంగారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ సోమవారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, జవహర్ నగర్ వాసులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు కుమారుడు

**పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మరియు ఖమ్మం జిల్లా కార్యదర్శి నాన బాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి ఆర్వపల్లినగేష్ భరోసాను కల్పించిన టి.డబ్ల్యూ.జె.ఎఫ్ హెచ్-2843 నాయకత్వం సభ్యులు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
గత నెల 28 వ తారీఖున సిద్దిపేట జిల్లా, చిన్న కోడూరు రహదారిపై జరిగిన కారు యాక్సిడెంట్ లో, టీబీజేఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సామ్రాట్ గుప్తా తనయుడు తర్షిత్ తేజ కు, తొడ బొక్క విరిగి అత్యవసర సర్జరీ జరిగింది. సర్జరీ అనంతరం రాష్ట్ర వ్యవస్థాపకులు కన్వీనర్ మామిడి సోమయ్య మరియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్,టీబీజేఏ నగర అధ్యక్షులు వి.ఆర్.ఎం ఛానల్ వెంకట్,హైదరాబాద్ నాగోల్ లోనీ పవన్ సాయి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో తర్షిత్ తేజను పరామర్శించడం జరిగింది.మామిడి సోమయ్య, ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ నీ సంప్రదించి, ఆపరేషన్ జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆపరేషన్ విజయవంతం చేయటానికి తాము ఎంతో శ్రమపడినాము అని డాక్టర్ తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ కి టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.మామిడి సోమయ్య మాట్లాడుతూ, భవిష్యత్తులో మన యూనియన్ సభ్యులకు ఎవరికైనా అనుకోని సంఘటనలు జరిగిన ఎడల ఇప్పుడు తర్షిత్ తేజకు ఏ విధంగా అయితే ఆర్థికంగా మనోధైర్యాన్ని కల్పించామో,అదే విధంగా ప్రతి యూనియన్ సభ్యునికి అండగా ఉంటామని వారు భరోసాను కల్పించారు. తర్షిత్ తేజ త్వరగా కోలుకోవాలని యధావిధిగా మళ్లీ తిరిగి పాఠశాలకు వెళ్లాలని వారు ఆకాంక్షించారు. ఇదే సమయంలో ఆపదలో ఉన్నటువంటి మన కుటుంబ సభ్యుడు సామ్రాట్ గుప్తా కుటుంబానికి ఆర్థికంగా, మన యూనియన్ తరుపున సహకారం అందించిన సభ్యులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు



తెలిపారు.

# పారిశుద్ధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా పంచాయతీ అధికారి టి.రాంబాబు**

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:**
ప్రతీ పంచాయతీలో పారిశుద్ధ్య పనుల పట్ల అప్రమతంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి టి. రాంబాబు ఆదేశించారు. డీపీవో సోమవారం మేజర్ పంచాయతీ ని సందర్శించారు. చెత్తచెదారం కలిగిన ప్రాంతాలను పరిశీలించారు. పారిశుద్ధ్యం పనుల పట్ల అసంతృప్తి ని వ్యక్తం చేశారు. సిబ్బంది పై అగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైతే తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో దగ్గర ఉండి చెత్త ను తొలిగించే పనులు చేయించారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు.. జిల్లాలో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తు సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం కోసం పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతీ పంచాయతీలో ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. దోమల నివారణ కు ఫాగింగ్ తప్పనిసరిగా చేయించాలని సూచించారు. పంచాయతీలలో తాగునీటి సమస్యలను తీర్చేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో మంగళవారం నుంచి సర్వే చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకు మొదటి విడతలో 190 మంది కి శిక్షణ అందించినట్లు తెలిపారు. మంగళవారం నుంచి జరగాల్సిన




రెండో విడత సర్పంచ్ల శిక్షణ మున్సిపల్ ఎన్నికల కారణంగా తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తిరిగి 17 నుంచి నిర్వహించేందుకు "ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 571 పంచాయతీలలో 5,300 మంది వార్డు సభ్యులకు ఈ నెల 20 నుంచి ఆయా మండల స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 48 శాతం పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు. మార్చి నాటికి నూరు శాతం సాధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి. హెచ్. శివ, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కార్యదర్శి శ్రీనివాస్ లు ఉన్నారు.

# గెలుపు జోష్ లో మట్టా ప్రసాద్

**- పార్టీ అండదండలు.. ప్రజలు ఆశీస్సులే నా బలగం - 1వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా మట్టా ప్రసాద్**

**సత్తుపల్లి ఫిబ్రవరి02(ప్రజా జ్యోతి)**
సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో 1వ వార్డు అభ్యర్థిగా స్థానికుడు, ప్రజల మనిషి, ప్రజాసేవే పరమావధిగా భావించే మట్టా ప్రసాద్ 1వ వార్డు అభ్యర్థిగా స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, పట్టణ పెద్దల ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం వార్డులోని ప్రజల తో మమేకంగా కలుస్తూ, అందరిని పరిచయం చేసుకుంటూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ, అభివృద్ధి చేసేవారిని ఆదరించండి, గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయుటకు దోహదప డతామని,గెలుపు పక్కా దిశలో ప్రచారం సాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందామని, ఎన్నో సేవలు చేసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచి సర్వీస్ అందించిన ఘనత మాకే దక్కిందని అన్నారు.



అధిష్టానం మేరకు 1వ వార్డులో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని,వార్డు ప్రజలందరూ ఆశీర్వదించి అభినందించి,గెలిపిస్తే సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతానని, మీలో ఒకడిగా ఉంటూ, మీలో ఒకడిగా ప్రతి సమస్యను పాలుపంచుకుంటానని, ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని,ప్రతి ఓటర్ ను పరిచయం చేసుకుంటూ,సమస్యలు తెలుసుకుంటూ గెలిపించాలని,ప్రతి ఒక్కరిని విన్నవించుకుంటున్నారు.

# విశ్రాంతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా... ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఫిబ్రవరి02(ప్రజా జ్యోతి) :** విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.సోమవారం సత్తుపల్లి లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన సమావేశానికి రాగమయి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అధ్యక్షత వహించిన ఎస్.కేశవరెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు రిటైర్మెంట్ తదనంతరం రావలసినవి ఆలస్యమౌతున్నందున కలుగుతున్న ఇబ్బందులను వివరించారు. ముఖ్యంగా హెల్త్ కార్డులు లేక కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోలేక పోతున్నారనీ,సత్వరమే హెల్త్ కార్డులు అమలు అయ్యేలా చూడాలని కోరారు. వచ్చే పెన్షన్ బ్యాంకు అప్పులకు ఈఎంఐ కి కూడా చాలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యలను తెలియచేసి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు ఏయస్.ప్రకాశరావు,అద్దంకి వెంకటరత్నం, వాణి,కమలకుమారి,సాంబశివరెడ్డి,యోగానంద్, బూరుగు దాసు,డి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు 16వ వార్డు కౌన్సిలర్ గా సిపిఐ అభ్యర్థి దామాల దయాకర్ ను గెలిపించండి



**కల్లూరు ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి :** ఈనెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు 16వ వార్డు కౌన్సిలర్ గా భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి దామల దయాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బి ఫారం ఇచ్చిన సందర్భంగా సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహారావు పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ కార్మికులు కష్టజీవుల ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కల్లూరు తో పాటు ఏడు గ్రామపంచాయతీలు కలిసి నూతనంగా మున్సిపాలిటీ ఏర్పడిందని పారిశుద్ధ్యం డ్రైనేజీ తదితర అనేక సమస్యలు తీ-ష్టవేశాయని అన్నారు. పరిపాలన సిబ్బంది పారిశుధ్యం కార్మికుల కొరత ఉందని, ఇప్పటికే కార్మికులు ఆరు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మికుల, ప్రజల స్థానిక అభివృద్ధి సమస్యల పై అవగాహన కలిగిన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి దామాల దయాకర్ ని గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. గడచిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో సిపిఐ సహకారంతో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించిందని ఈ ఎన్నికల్లోనూ కలిసి పనిచేయాలని ప్రయత్నించామన్నారు. కాంగ్రెస్ నుండి సానుకూల స్పందన లేకపోవడంతో ఒంటరిగానే సిపిఐ ఒక స్థానంలో పోటీ చేస్తున్నదని అవార్డులో స్థానిక కాంగ్రెస్ వాదులు ప్రజాస్వామిక వాదులు సిపిఐ అభ్యర్థి గెలుపుకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, అభ్యర్థి దామల దయాకర్ ఎఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు పాల్గొన్నారు.

# నేడే విత్ డ్రా.. చివరి గడువు




పురపాలక ఎన్నికలు ఈనెల 11న జరగనున్న నేపథ్యంలో నామినేషన్ల ఘట్టం పూర్తయింది నేటితో ఉప సవరణల తేదీ పూర్తి కానుంది ఈ క్రమంలో వైరాలో 190 నామినేషన్లు వచ్చాయి అందులో మిక్కిలిగా కాంగ్రెస్ పార్టీ నుండి ఆశాహోవులు 92 నామినేషన్లు దాఖలు చేశారు అసలే వర్గ పోరు దండిగా ఉన్న 92 మందిని వడపోసి 20 వార్డులకు అభ్యర్థులను నియమించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ పైన ఉన్నది. సోమవారం 12 వార్డులో ఒకటి 15 వార్డులో ఒకటి మొత్తం రెండు నామినేషన్ లు విత్ డ్రా అయ్యాయి.

## సభలు, సమావేశాలకు పోలీస్ అనుమతులు తీసుకోవాలి - ఎస్ ఐ పుష్పాల రామారావు




**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి:** వైరా మున్సిపల్ ఎన్నికలు ఈనెల 11న జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి పోలీస్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని వైరా ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుంపులుగా రోడ్ల పైన గుమ్మికూడి ఉండవద్దని ప్రజలకు సూచించారు. పోలీస్ ఆదేశాలను ధిక్కరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సభలకి, సమావేశాలకి, మైక్ పర్మిషన్ కి వైరా ఏసిపి ద్వారా అనుమతి తీసుకోవాలని, ప్రచార వెహికల్ పర్మిషన్ మున్సిపల్ కమిషనర్ ద్వారా తీసుకోవాలని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు శాంతియుతంగా ప్రచారం చేసుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటామని హెచ్చరించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలిపారు.

## 2వ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది(పిఓ)లకు శిక్షణ కార్యక్రమం..



**కల్లూరు, ఫిబ్రవరి 02: ప్రజా జ్యోతి :** రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు లో భాగంగా పోలింగ్ సిబ్బంది(పిఓ)లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కల్లూరు పట్టణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో పోలింగ్ ఆఫీసర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో జాగ్రత్తలు, బాధ్యతలు, సూచనలు, సలహాలు అందించారు. ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌ల వద్ద జరిగే పనులు, ఓటర్లకు సహాయం, రికార్డుల ఖచ్చితత్వం వంటి అంశాలపై సబ్ కలెక్టర్ వివరంగా చర్చించారు. మాస్టర్ ట్రైనీ (టి ఓ టి)ల ద్వారా 41మంది పి ఓ లకు శిక్షణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం.రామదుర్గారెడ్డి, ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ చలపతిరావు, ఎమ్మార్వో సాంబశివుడు, మాస్టర్ ట్రైనిస్ మురళి మోహన్, చెన్నకేశవ రెడ్డి, సత్యం, ఎన్నికల స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## మంగాపురంతండా సర్పంచ్ ఔదార్యం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :** మండలం లోని మంగాపురంతండా సర్పంచ్ దీరావత్ అశోక రాణి ఔదార్యం ను చాటుకున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం లో గుమస్తాగా పని చేస్తున్న నాగ మాత్యమూర్తి సోమవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి దంపతులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేల ను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, సొసైటీ మాజీ అధ్యక్షుడు బాలాజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీత్యా, గ్రామ పెద్దలు భూక్యా గోబ్రియా, కిషన్, రిటైర్మెంట్ కండక్టర్ రమణ, నరేష్, వెంకటేశ్వర్లు, బుడక నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి అర కొర నిధులతో అన్యాయం

-TPTF జిల్లా ప్రధాన కార్యదర్శి, టి వెంగళరావు.

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :** ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని టీ.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు అన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు తగిన మొత్తంలో జరగడం లేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు ఇది మొత్తం బడ్జెట్లో కేవలం 2.6 శాతం మాత్రమే. ఎన్ని ప్రసంగాలు చేసిన క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేటువంటి పిల్లలకు గుణాత్మకమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఈ నిధులు ఏమాత్రం సరిపోవు. పేద మధ్యతరగతి ప్రజలకు విద్యా అందని ద్రాక్షా గానే మిగిలిపోతుంది.విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం వలన విద్యారంగానికి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నది. ఊదరగొట్టే ప్రసంగాలు ఇస్తున్న పాలకులు, విద్యారంగం పట్ల బడ్జెట్లో సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు లేకుండా బడ్జెట్ పట్ల ప్రసంగాలు ఎన్ని చేసినా పేదలకు విద్య అందడం చాలా కష్టం. గత సంవత్సరము కేటాయింపు2.6 కంటే ఈ సారి ఏమాత్రం పెరుగుదల లేకపోవడం గమనార్హం . ప్రపంచంలో వస్తున్నటువంటి మార్పులకు ,శాస్త్రీయ, సాంకేతిక, విద్యను బలోపేతం చేయడంలో ఇలాంటి విద్యారంగ బడ్జెట్ దీనికి సరిపోనిది.ఇప్పటికైనా పాలకులు బడ్జెట్లో విద్యకు మరింత నిధులు కేటాయింపులు జరగాలని తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంగళరావు పేర్కొన్నారు.



## వలన కూలీల ప్రేమ జంట ను ఒక్కటి చేసిన రైతులు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :** మధ్యప్రదేశ్ కు చెందిన వలస కూలీలు ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మోటాపురం లోని భూక్యా మోహాన్రావు, భూక్యా లక్ష్మణ్ లు అనే రైతులకు మిర్చి తోటలో కాయలు వేరేందుకు ఓ ముఠా వస్తారు. ఇలా దాదాపు ఐదేళ్ల నుంచి గ్రామంకు వలస వచ్చి, 4 నెలలు పాటు గ్రామంలో మిర్చి తోటలో ఇతర పనులు చేసుకునేవారు. మిర్చి తో పాటు ఇతర పనులు చేసుకుని తిరిగి వారి సొంత గ్రామం కు వెళ్లారు. ఇలా వచ్చిన గుంపులో ఓ జంట ప్రేమలో పడ్డారు. పూల్సింగ్ (24), ఆశా (19) అనే ఇరువురు గత మూడేళ్ల గా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ ను గుర్తించిన సదరు రైతు సోదరులు ఇరువర్గాల తల్లిదండ్రులను ఫోన్ ద్వారా కౌన్సిలింగ్ చేసి ఒప్పించారు. వారి అంగీకరం తెలిపిన తరువాత ముఠా మొత్తం తో చర్చించి అన్నితానై రైతు సోదరులు సోమవారం స్థానిక వీరన్న స్వామి దేవాలయం లో అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. అందుకు అవసరమైన భోజనాలతో పాటు ఇతర ఖర్చులను సైతం రైతు సోదరులు భరించారు. అంతే కాదు... ఈ వివాహం కు గ్రామంలోని గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు. భాగం నరసింహారావు, మూడు శ్రీను తదితరులు పాల్గొని రైతు సోదరులను అభినందించారు



## గాయపడిన వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది

**సత్తుపల్లి ఫిబ్రవరి02(ప్రజా జ్యోతి):** మండల పరిధి లోని తాళ్లమడ వంతెన దగ్గరలో కుక్క అడ్డు వచ్చి ఓ ప్రైవేటు ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. రోజువారి సత్తుపల్లి నుంచి సీతానగరం ప్రైవేటు పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయుడికి వంతెన దిగుతున్న సమయంలో కుక్క రోడ్డు మీదకు అడ్డు వచ్చి బైక్ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది జుమీ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ, పైలెట్ రాధాకృష్ణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.. తీవ్ర గాయాలు పాలైన ప్రైవేటు ఉపాధ్యాయుడికి భోగేశీ చెన్నారావు అక్కడికక్కడే వైద్యం అందించి, సత్తుపల్లి 108 అంబులెన్స్ లో మెరుగైన వైద్యం అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, సకాలంలో స్పందించిన 108 సిబ్బందిని, భోగేం. చెన్నారావు కుటుంబ సభ్యులు,తాళ్లమడ, సత్తుపల్లి ప్రయాణికులు, 108 జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ అభినందించారు.



## ఆలయ వార్షిక బ్రహ్మోత్సవానికి రాండి

### ఎమ్మెల్యేకు ఆహ్వానం అందించిన కమిటీ సభ్యులు

**సత్తుపల్లి ఫిబ్రవరి02(ప్రజా జ్యోతి) :** పట్టణం లోని ద్వారకాపురి కాలనీ లో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవానికి రావాలని ఆలయ కమిటీ సభ్యులు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు సోమవారం ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, ద్రోణంరాజు మల్లిఖార్జున శర్మ, వంగరి రాకేష్, ప్రధానార్చకులు శ్రీమాన్ ఉదయ్ కుమార్,గాదె నాగు,రాగాల రమేష్ రెడ్డి,శేఖర్, రత్తయ్య తదితరులు ఉన్నారు.



# 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని దేవజ్యోతి

**- జోరుగా ఎన్నికల ప్రచారం**

**సతుపల్లి ఫిబ్రవరి02(ప్రజా జ్యోతి ) :** సతుపల్లి మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన విద్యావంతురాలు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దేవ జ్యోతి సోమవారం వార్డులో విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆమె ఇంటింటికీ తిరుగుతూ, ప్రజల సాధకబాధకాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, వార్డు అభివృద్ధి ధ్యేయంగా తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. విద్యావంతు రాలిగా, రిటైర్డ్ ప్రిన్సిపాల్ గా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార



కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు పాల్గొని మాట్లాడుతూ దేవ జ్యోతి వంటి విద్యావంతులు రాజకీయాల్లోకి రావడం వార్డు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తెలుగు ఆత్మగౌరవానికి ముసుగు - చెరుకూరు చలపతి

**- పాత గోనెబత్తాలతో జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు ప్రజా జ్యోతి శీర్షికకి స్పందన**

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :** వైరా మున్సిపాలిటీలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మున్సిపల్ కమిషనర్ ఆదివారం రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులేయాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వటంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పాత గోనె సంచులతో ముసుగులు వేయడంతో తెలుగుదేశం నాయకులు అవమానకరంగా భావించారు. వైరా నియోజకవర్గ అధ్యక్షులు చెరుకూరు చలపతి మున్సిపల్ కమిషనర్ గురిలింగంని ఫోన్లో సంప్రదించి పాత బస్తాలు తొలగించి వైట్ క్లాత్ ఉపయోగించి విగ్రహాలను కనపడకుండా చేయాలని సూచించడంతో గతంలో నేను పని చేసిన చోట కూడా ఇలాగే చేశానని, ఎలా చేయాలో నాకు తెలుసు అని, తర్వాత మాట్లాడదాం



అని సమాధానం చెప్పడంతో, చలపతి ఆ పార్టీ ఆధ్వర్యంలో పురపాలక కార్యాలయం ముందు ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై పుష్పాల రామారావు కార్యాలయానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి శాంతింప చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పాత బస్తాలు తొలగించి కొత్త వైట్ క్లాత్ తో ముసుగులు తొలగించారు. అనంతరం చలపతి మీడియాతో మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవమైన ఎన్టీఆర్ ని అవమానించిన కమిషనర్ చర్యలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సురేందర్ వైరా పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ ఏలూరు నరసింహారావు, సూర్య దేవర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# విజయం కావాలంటే. ముందు నిన్ను నువ్వు నమ్ముకో

**- ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చెరుకూరి రమేశ్.**

**- జేవీఆర్ కళాశాలలోపరీక్షలా.భయమేందుకు'అంశంపై విద్యార్థులకు అవగాహన**

**- మోటివేషన్ క్లాస్ విజయవంతం**

**- 400మందికి పైగా హాజరైన పదో తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు**

**పాలేరు ఆర్.సి. ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి**

ఒక మనిషి జీవితంలో పైకి ఎదగాలంటే, ఇతరులపై కాకుండా తనపై తానే నమ్మకం పెట్టుకోవాలని. అదే విజయానికి తొలి మెట్టు అని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చెరుకూరి రమేశ్ అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో జేవీఆర్ కళాశాలలోపదోతరగతివిద్యార్థులు,తల్లిదండ్రులకు 'పరీక్షలా..భయమేందుకు'అంశంపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రమేశ్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు పరీక్షలను ఎలా రాయాలో మెళకువలు నేర్పించారు. నమ్మకం ఉన్న చోట భయానికి చోటు ఉండదన్నారు. మిమ్మల్ని మీరు నమ్మితే, ప్రపంచం మిమ్మల్ని నమ్ముతుందన్నారు.నేను చేయగలను అన్న భావనే భయాన్ని ఓడిస్తుందన్నారు. నాకు రాదు అనేది కాకుండా నేను నేర్చుకుంటున్నాను గా మార్చండి.మన మాటలే మన మనసును నియంత్రిస్తాయన్నారు. ఎంత చదివామన్నది కాదు, ఎంత రాయగలమన్నదే పరీక్షలో ముఖ్యం. మనలో ఉన్న శక్తి, సామర్థ్యాలపై మనకే నమ్మకం లేకపోతే అవి బయటికి రావన్నారు. చాలా మంది విద్యార్థుల్లో భయం ఉంటుందన్నారు. దానిని వీడితే విజయం




సొంతం అవుతందన్నారు.మన మీద మనకు నమ్మకం ఉంటే ప్రపంచం మనల్ని నమ్మక తప్పదన్నారు. చదువుకునేందుకు మంచి వాతావరణాన్ని సృష్టించుకోవాలన్నారు. టీవీ, ఫోన్, కంప్యూటర్, మ్యూజిక్ ప్లేయర్‌కి దూరంగా ఉండాలి. స్పష్టమైన లక్ష్యాన్ని పెట్టుకోని ఏకాగ్రతతో చదవాన్నారు. ఏ పనికి ఎంత సమయం కేటాయించాలో పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకోవాని సూచించారు. మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు. యోగా, ధ్యానం మొదలైన టెక్నిక్స్ ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమానికి 400మందికి పైగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పదో తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ రెయిన్ బో జేవీఆర్ కళాశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యార్థులకు పరీక్షలంటే భయం పోయేలా అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, ఇన్ చార్జులు పాపారావు, నాజియా, కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ సర్క్యూట్ తో గృహోప కారణాలు దగ్ధం

**లక్ష రూపాయలు ఆస్తి నష్టం, అప్పన్న హస్తం కోసం చూస్తున్న కుటుంబం**



**కల్లూరు ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి :** కల్లూరు పట్టణం మధిర రోడ్డు ఏకలవ్య నగర్ లో సోమవారం తెల్లవారుజామున కరెంట్ షాట్ సర్క్యూట్ తో ప్రాణాపాయం తప్పి ఓ కుటుంబం కట్టుబట్టలతో బయటపడిన సంఘటన చోటు చేసుకుంది. ఏకలవ్య నగర్లో నివాసం ఉంటూ హోటల్లో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఏరుకుల సామాజిక వర్గానికి చెందిన బొడ్డు రవి, కుమారి దంపతులు ముగ్గురు సంతానంతో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. తెల్లవారు జామున నిద్రిస్తున్న గదిలో దట్టమైన పొగతో నిండి టీవీ పెద్ద శబ్దంతో రావడంతో ఒక్కసారిగా కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో బయటికి వచ్చారు. సంఘట గమనించిన చుట్టుపక్కల వారు కత్తి గడకర్రతో విద్యుత్ సప్లై ని నిలిపి వేశారు. ఈ సంఘటనలో కుటుంబ పోషణకు దాచుకున్న మూలధనం 30,000, రూపాయలు బుగ్గిపాలు కాగా పిల్లలు చదువుకుంటున్న పుస్తకాలు, బట్టలు, చరవాణి వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. దీనస్థితిలో పిల్లలు తో సహా అప్పన్న హస్తం కోసం చూస్తున్న కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరారు.

# ప్రత్యేక ఆహ్వానం తిరుమలయపాలెం మండ లంలోని మాదిరిపురం గ్రామంలో ఉన్న మదర్సా-యె-అరబియ ఇద్దదుల్ ఉలూమ్ ఆధ్వర్యంలో గొప్ప బహిరంగ సభ

**- జల్సా పైగామె రమజాన్ అవుర్ హమారి జిమ్మేదారిలి**



**తిరుమలయపాలెం మండలం 02 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** 04/02/2026 ఫిబ్రవరి .బుధవారం అసర్ నమాజ్ వెంటనే ప్రారంభం అవుతుంది

సభాధ్యక్షులు : (1)(హజ్రత్ మౌలానా మహమ్మద్ బది ఉజ్జమా సాహబ్ నోమాని (ప్రిన్సిపల్ మదర్సా అరబియా ఇద్దదుల్ ఉలూమ్, మరిపెడబంగ్లా)

ముఖ్య అతిథులు :

(2)(హజ్రత్ మౌలానా సయ్యద్ బషీర్ అహ్మద్ అష్రఫ్ సాహబ్ హుసామి ఖలీఫా హజ్రత్ మౌలానా హమీదొద్దీన్ ఆఖిల్ హుసామి సాహబ్ (రహ), హైదరాబాద్. )

(3)(హజ్రత్ మౌలానా మహ్మద్ ఉమర్ ఫారూఖ్ సాహబ్ ఖాస్మి ఖలీఫా హజ్రత్ మౌలానా హాఫిజ్ పీర్ జుల్ఫిఖార్ సాహబ్ నక్షుంది (రహ), కరీంనగర్. ) తెలుగు ప్రసంగీకులు : (4)హజ్రత్ మౌలానా సులేమాన్ అజ్మల్ మజాహిరి సాహబ్, గుంటూరు.

నాజిమ్ జల్సా

హజ్రత్ ముఫ్తి మౌలానా జకరియ సాహబ్, నాజిమ్ మదర్సా అల్మహదుల్ ఆలి, వరంగల్, నాత్ ఖా హాఫిజ్ మొహమ్మద్ అబ్దుల్ అజీజ్ సాహబ్, మిర్యాలగూడ

ఆహ్వానితులు :హాఫిజ్ మొహమ్మద్ అబ్దుల్ కరీమ్ మౌలానా మొహమ్మద్ అఫ్జల్ హుస్సేన్ మౌలానా సయ్యద్ అక్బర్ మౌలానా అబ్దుర్ రజాఖ్ హాఫిజ్ మొహమ్మద్ కాజిమ్ మాస్టర్ మొహమ్మద్ అబ్దుల్ హమీద్ మౌల్వి షహాబొద్దీన్ హాఫిజ్ అహ్మద్ హుస్సేన్ హాఫిజ్ మొహమ్మద్ అబ్దుస్ సమద్ హఫీజ్ సయ్యద్ యాసిన్ హఫీజ్ సయ్యద్ జునైద్ హఫీజ్ సయ్యద్ అబ్దుల్ రెహమాన్ హఫీజ్ అబ్దుల్ మజీద్ హాఫిజ్ మొహమ్మద్ సాజిద్హఫీజ్ ముహమ్మద్ సర్వర్ హఫీజ్ ముహమ్మద్ అమ్జాద్ పాషా భాయ్ సయ్యద్ జాహిద్ఇట్టి పవిత్ర జల్సా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు.

మదర్సా ఇంతేజామియా

# తెలుగు ఆత్మగౌరవానికి ముసుగు - చెరుకూరు చలపతి

**- పాత గోనెబత్తాలతో జాతీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు ప్రజా జ్యోతి శీర్షికకి స్పందన**



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి :** వైరా మున్సిపాలిటీలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మున్సిపల్ కమిషనర్ ఆదివారం రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులేయాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వటంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పాత గోనె సంచులతో ముసుగులు వేయడంతో తెలుగుదేశం నాయకులు అవమానకరంగా భావించారు. వైరా నియోజకవర్గ అధ్యక్షులు చెరుకూరు చలపతి మున్సిపల్ కమిషనర్ గురిలింగంని ఫోన్లో సంప్రదించి పాత బస్తాలు తొలగించి వైట్ క్లాత్ ఉపయోగించి విగ్రహాలను కనపడకుండా చేయాలని సూచించడంతో గతంలో నేను పని చేసిన చోట కూడా ఇలాగే చేశానని, ఎలా చేయాలో నాకు తెలుసు అని, తర్వాత మాట్లాడదాం అని సమాధానం చెప్పడంతో, చలపతి ఆ పార్టీ ఆధ్వర్యంలో పురపాలక కార్యాలయం ముందు ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై పుష్పాల రామారావు కార్యాలయానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి శాంతింప చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పాత బస్తాలు సిబ్బందితో తొలగించి కొత్త వైట్ క్లాత్ తో ముసుగులు తొడిగించారు. అనంతరం చలపతి మీడియాతో మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవమైన ఎన్టీఆర్ ని అవమానించిన కమిషనర్ చర్యలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సురేందర్ వైరా పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ ఏలూరు నరసింహారావు, సూర్య దేవర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు ప్రారంభం



**కారేపల్లి, ఫిబ్రవరి 2, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీలో సోమవారం ఉపాధి హామీ పథకం పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి హేమలత బాలాజీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, గ్రామ ప్రజల జీవనోపాధికి ఎంతో దోహదపడుతోంది. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో నిరుద్యోగ సమస్యను తగ్గించడం, పేద, మధ్యతరగతి కుటుంబాలకు స్థిరమైన ఆదాయం కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. కాలువల శుభ్రపరిచే పనులు, రోడ్ల మరమ్మతులు, మొక్కలు నాటడం, చెరువుల అభివృద్ధి వంటి పనులు చేపట్టడం వల్ల గ్రామ సుందరీకరణతో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథక సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కు సమ్మె నోటీసులు అందజేసిన పంచాయతీ కార్మికులు




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు ఎర్రుపాలెం ఎంపీడీవో ఆఫీసు నందు ఎంపీడీవో కి సమ్మె నోటీసులు అందజేశారు నూతనంగా ఏర్పడిన కొందరు సర్పంచులు గ్రామపంచాయతీ కార్మికులను వేధింపులకు గురిచేసివారి స్థానంలో కొత్తవారిని నియమిస్తున్నారు ఇట్టి విషయంపై తగు చర్య తీసుకోవాల్సిందిగా కోరడం జరిగినది ఇందిరమ్మ ఇండ్లు కార్మికులకు ఇవ్వాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షుడు గంతాల నాగేశ్వరరావు ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు గౌరవాధ్యక్షులు దూధిగం శ్రీనివాసరావు వంగూరి ప్రభాకర్ రావు కృష్ణారావు రామకృష్ణ ఆజప్ప గోపి చిన్న ఈశ్వరమ్మ మల్లేశ్వరి గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

# గైగోళ్ళపల్లిలో మెగా ఉచిత వైద్య శిబిరం

**- బానోత్ వెంకటేష్ ఆధ్వర్యంలో 4 వేల మందికి వైద్య సేవలు**



**పాలేరు ఆర్.సి ఫిబ్రవరి0 2 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం గైగోళ్ళపల్లి గ్రామంలో గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా బానోత్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం ఘనంగా జరిగింది. ఖమ్మం జిల్లా చివర దూరప్రాంత గ్రామాలు, తండాల్లో నివసించే ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ మెగా వైద్య శిబిరాన్ని ఉమ్మడి గైగోళ్ళపల్లికి గ్రామ పంచాయతీ కి చెందిన లాల్సింగ్ తండా, సంధ్యా తండాల గ్రామ పంచాయతీల తో గ్రామలతోపాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన సుమారు 5,000 మంది ప్రజలు వినియోగించుకున్నారు. ఉదయం నుంచే ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి తరలిరావడంతో గైగోళ్ళపల్లి గ్రామం సందడిగా మారింది. ఖమ్మం పట్టణానికి చెందిన 15 మంది ప్రముఖ వైద్యులు, డాక్టర్ కోట ప్రవీణ్, డాక్టర్ పారా ఉషా, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్, డాక్టర్ జాబిశెట్టి రేణుక, డాక్టర్ అన్వర్, డాక్టర్ శ్రీధర్ గౌడ్, డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ వెంకన్న, డాక్టర్ శశాంఖ, డాక్టర్ రవికుమార్, తో పాటూ వివిధ రకాల డాక్టర్లు ఈ శిబిరంలో పాల్గొని సేవలందించారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కంటి, దంత, ఎముకల వ్యాధులు, చర్మ వ్యాధులు, మహిళా ఆరోగ్య సమస్యలపై ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. వైద్యులు రోగులకు వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, జీవనశైలిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయడంతో పాటు, అధిక చికిత్స అవసరమైన వారిని సేవలు అందుంచారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు పారా నాగేశ్వరావు, పారా శ్రీనివాసరావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల కొరత వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సేవా భావంతో ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు బానోత్ వెంకటేష్ వారు అభినందించారు. ఈ శిబిరాన్ని క్రమబద్ధంగా నిర్వహించేందుకు, వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. నిర్వాహకులు, వాలంటీర్లు, స్థానిక యువత సమన్వయంతో పనిచేయడంతో ఎలాంటి గందరగోళం లేకుండా వైద్య సేవలు అందించగలిగారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరం గ్రామీణ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు, వైద్య ఖర్చుల భారం తగ్గించిందని గ్రామస్థులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని, తండా ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరారు. ఈ గైగోళ్ళపల్లి గ్రామ సర్పంచ్ అనూష సైదులు, లాల్ సింగ్ తండా సర్పంచ్ సావిత్రి కోటేశ్వరరావు, తో పాటు ఈ కార్యక్రమంలో భూక్యా శంకర్, భూక్యా మంగ్యా, భూక్యా భీమా, భూక్యా సైదులు, బానోత్ సురేందర్, బానోత్ వీరన్న, భూక్యా కుమార్, బానోత్ దేవ్జీ, భూక్యా చందు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట కార్మికుల నిరసన.**




**కారేపల్లి, ఫిబ్రవరి 2, ప్రజా జ్యోతి :** రైల్వే కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. జాతీయ కొర్కెల దినోత్సవం సందర్భంగా ఏఐఆరఎఫ్-ఎస్సీఆర్ ఎంయూ ఆధ్వర్యంలో కార్మికులు అందోళనను చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సీఆర్ ఎంయూ డోర్నకల్ బ్రాంచ్ చైర్మన్ చరణ్ నాయక్, కార్యదర్శి అంజియాదవ్ లు మాట్లాడుతూ 8వ వేతన సంఘం సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, సేఫ్టీ కేటగిరి సిబ్బందికి రిస్క్ హార్డ్ షిఫ్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రాక్ మెయింటెనర్ల అందరికి రూ. 4200 గ్రేడ్ పే వేతనం అమలు చేయాలన్నారు. డెరక్టు రిక్రూట్మెంట్ కోటాలో 10శాతం పోస్టులు ఎల్డీసీఈ కు కేటాయించాలన్నారు. రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీఆరఎంయూ అసిస్టెంట్ సెక్రటరీలు కరణ్ సింగ్, బాలాజీ, వైస్ చైర్మెన్లు సుందరయ్య, అరుణ్, యూత్ కమిటీ సభ్యులు బెజవాడ కఅష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల కోలాహలం. పండుగలా భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పాలేరు ఆర్.సి. ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి సైన్యం ఖమ్మం గడ్డపై మరోసారి తమ ఉత్సాహాన్ని చాటుకుంది. మంత్రి గారి నమ్మకస్తుడు, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఏదులాపురం సాయి గణేష్ నగర్లో మిన్నంటాయి. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానుల పోటెత్తిన జనసందోహంతో పార్టీ కార్యాలయం జనసముద్రమైంది.

**మంత్రి రెండు కళ్లు ఒకే వేదికపై!**

ఈ వేడుకలకు మంత్రి పొంగులేటి గారి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. మంత్రి కి రెండు కళ్లలా ఉంటూ నియోజకవర్గ బాధ్యతలు భుజాన వేసుకున్న దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు ఒకే వేదికపై కనిపించడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరిసింది. శ్రీనివాస్ రెడ్డి చేత కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలుపుతూ దయాకర్ రెడ్డి అత్మీయ ఆలింగనం చేసుకున్నారు.

**అభిమానం వెల్లువెత్తింది.**

కేవలం వేడుకగానే కాకుండా, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలా ఈ కార్యక్రమం సాగింది. "పొంగులేటి గారి ఆశయమే మన మార్గం – ప్రజల సేవయే మన లక్ష్యం" అన్న నినాదాలతో సాయి గణేష్ నగర్ మార్మోగింది. భారీ కేకులు, గజమాలలతో అభిమానులు తమ నాయకుడిపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. ఎటు చూసినా కాంగ్రెస్ జెండాలు, కార్యకర్తల కేరింతలతో ఆ ప్రాంతమంతా. హస్తం శ్రేణుల జోష్తో నిండిపోయింది.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు

# ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వెంటనే చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నుండి గ్రామస్థులు, గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా చర్యలకు దరఖాస్తు సమర్పించగా, సత్తుపల్లి తహసీల్దార్ నకు విచారణ చేసి, చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి పిడకల రాంబాయి, తనకు ఇల్లు లేదని, డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించుటకు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా పట్టణం నుండి ఎస్కె. గాలిబి, తనకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయ పాలెం మండలం సుబ్లేడ్ గ్రామం నుండి పి. వెంకటమ్మ, తన భర్త ఎల్లయ్య జూన్, 2023 లో మరణించారని, తనకు ప్రభుత్వం నుండి వితంతు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు సమర్పించగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల్లో పనిచేసి 31 జనవరి న పదవీ విరమణ చెందిన 7 గురు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ సన్మానించి, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 16వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా జొన్నలగడ్డ శ్రీను

**కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి**
**అధిష్టానం... పెద్దలు ఆశీర్వాదాలు ఉన్నాయి**
**వార్డు ప్రజలు ఆశీర్వదించండి....గెలిపించండి**

**సత్తుపల్లి ఫిబ్రవరి02(ప్రజా జ్యోతి)**

సత్తుపల్లి మున్సిపాలిటీ 16వ వార్డు అభ్యర్థిగా జొన్నలగడ్డ శ్రీనివాసరావు (దేవి స్వీట్స్) స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, పట్టణ కాంగ్రెస్ పెద్దలు, నాయకులు అండదండలతో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని మొదలుపెట్టారు. డోర్ టు డోర్ ప్రచారం చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ, అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమైతుందని, ప్రతి నిరుపేద కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వార్డు ప్రజలందరూ ఆశీర్వదించి, అభినందించి గెలిపిస్తే ఇంకా మెరుగైన సేవలు చేస్తానని, అభివృద్ధిలో ముందు ఉంచుతానని, ఓటర్ మహాశయులకు వేడుకొన్నారు. తొలిసారి ప్రజలకు సేవ చేసే అవకాశం భాగ్యం కల్పించిన పెద్దలకు అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.





## రాజారం గ్రామంలో పాడి పశువులకి వైద్య శిబిరం నిర్వహించిన వైద్యాధికారులు



**తిరుమలాయపాలెం మండలం. 02 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)**

తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామంలో సోమవారం పాడిపశువులకి పశు వైద్యాధికారులు , గోపాలమిత్రల ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సుబ్లేడు వైద్యాధికారి షైక్. జానీ , బీరోలు వైద్యాధికారి డి భవిత ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఆ గ్రామంలోని పాడి రైతులతో మాట్లాడుతూ ఎదకి రాని గేదెలను గుర్తించి అవి ఎదకి వచ్చేలా వైద్యపరీక్షలు చేపించుకోవాలని, అలా వైద్యపరీక్షలు చేపించుకొన్న తరువాత అవి ఎదకి వస్తే గూపాలమిత్రల సహాయంతో కృత్రిమ ఇంజక్షన్స్ వేయించి గర్భదారణ ఐయ్యే విదంగా పశువులకి వైద్యం చేపించుకోవాలని రైతులకి చూచించారు. అదేవిదంగా సూడి గేదెలను పరీక్షించి వాటికి సరైన మందులు పంపిణీ చేశారు. పాలిచ్చే పాడి గేదెలకి పాల దిగుబడి పెరగటానికి మినరల్ మిక్షర్ పాకెట్స్ పంపిణీ చేశారు. అదేవిదంగా లేగ దూడలకి జబ్బులు ఆశించకుండా సక్రమంగా పెరుగుదలకి, నట్టల నివారనకి లేగ దూడలకి నట్టల మందులు పోశారు. పాడి పశువులకి ఇంకేమైనా జబ్బులు కానీ ఏ ఇతరత్రా సమస్యలు వస్తే మన ఊర్లల్లో గోపాలమిత్రలు వస్తూవుంటారు వారికి చెప్పి వైద్యం చేపించుకోవచ్చని తెలిపారు. వారి తో పాటు మేమూ వచ్చి మీ గ్రామంలోనే వైద్య పరీక్షలు నిర్వహించి సకాలంలో మీ పశువులను కాపాడుతామని రైతులకి తెలియజేశారు. ఈ పాడి పశువుల వైద్య శిబిరంలో రాజారం గ్రామ సర్పంచ్ మందుల. అరుణ గోపాలమిత్ర సూపర్వైజర్ నాగేశ్వర్రావు , రాజారం గోపాల మిత్ర దరిపల్లి. భాస్కర్ , వారితోపాటు వివిధ గ్రామాల గోపాలమిత్రలు సి హెచ్. మధారు, నేలమర్రి. నారాయణ, తూముట్ల శ్రీను, మట్టే. వీరబాబు ఆ గ్రామ రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో వీడని బి.. ఉత్కంఠ



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి**

వైరా పురపాలకంలో రాజకీయ అత్యర్థుల పోరుకంటే కాంగ్రెస్ లో గ్రూపుల ఉత్కంఠం రసకందంగా ఉంది. కాంగ్రెస్లో అంతర్గత పోరు తెలిసిందే, సోమవారం రాత్రి వరకు ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో సీట్ల కసరత్తు జరిగింది. అయితే మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గానికి చెందిన బొర్ర రాజశేఖర్ కి పది వార్డులు వైస్ చైర్మన్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్టు తెలిసింది. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వర్గానికి చెందిన పువాళ్ళ దుర్గాప్రసాద్ కి చైర్మన్ పదవి ఇవ్వటంతో పాటు పది వార్డులు కేటాయించడం జరిగిందని తెలిసింది. రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి వర్గం కట్ల రంగారావు 4 సీట్లు అడగ్గా రెండు సీట్లకి కుదించినట్లు తెలిసింది. అయితే ఈ రెండు సీట్లు భట్టి వర్గం నుంచి ఇవ్వాలని రాజా ప్రతిపాదిస్తే, పువ్వాళ్ళ చెరొకటి ఇద్దామని నిర్ణయానికి వచ్చినట్టుగా సమాచారం. చైర్ పర్సన్ పదవి భట్టి విక్రమార్క వర్గానికి చెందిన పువాళ్ళ ఇందుమతికి చైర్పర్సన్ కన్ఫామ్ చేశారు. వైస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి వర్గానికి చెందిన బోర్రకి కేటాయించడం జరిగింది బీసీ వర్గానికి చెందిన దార్న రాజశేఖర్ కి ఆ పదవి దక్కే అవకాశాలు ఉన్నట్టు పార్టీలో అంతర్గత సమాచారం. ఈ క్రమంలో వార్డుల వారిగా ఉన్న 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నామినేషన్లు 92 కాగా 72 మందికి ఎలాంటి పాదావులు ఇవ్వనున్నారు అనే అంశంపై ఎమ్మెల్యే రామదాసు నాయక్ క్లారిటీగా చెప్పారు. సోమవారం సమావేశం చేసినప్పటికీ రాత్రి 10 గంటల వరకు సీట్ల పంచాయతీ తెగలేదు నేడు భీమ్ లు ఇచ్చే అవకాశం ఉంది అభ్యర్థులని రహస్యంగా పిలిచి అందజేస్తారని అనే సమాచారం ఉంది.

## ఆపరేషన్ స్మైల్ - XII లో 105 మంది చిన్నారులకు విముక్తి పోలీస్ కమిషనర్

ఉండే ప్రాంతాలను తెలుసుకొని వాటిని బ్లాక్ స్పాట్?లుగా గుర్తించి చిన్నారులను విముక్తి కలిగించామన్నారు. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, బస్?స్టేషన్లు, ట్రాఫిక్ కూడళ్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, టీస్టాళ్ళు, దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ఆపరేషన్ స్మైల్?లో చైల్డ్ ట్రాక్ పోర్టల్, ముఖ కవళికలను గుర్తించే దర్పణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సత్ఫలితాలనిచ్చిందని పేర్కొన్నారు. అనేక మంది తప్పిపోయిన పిల్లలను దర్పణ్ అప్లికేషన్ సాయంతో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారని? అన్నారు. ఇతర రాష్ట్రాల చిన్నారుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులకు అప్పగించారని వివరించారు. పిల్లలను అక్రమంగా తరలించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టామని అన్నారు. చిన్నారులను రక్షించేందుకు ఒక్కొక్క డివిజన్ లో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు ఏఎస్సై ఇద్దరు కానిస్టేబుళ్లు (మహిళా అధికారితో సహా) తో కూడిన ఐదుగురు సభ్యులతో కూడిన బృందాలు తనిఖీలు చేపట్టిన్నట్లు తెలిపారు. గత ఏడాది ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా 53 మందిని, ఈ ఏడాది 105 మంది చిన్నారులకు విముక్తి కల్పించి తల్లిదండ్రుల చెంతకు చేర్చామన్నారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేసిన అధికారులకు ప్రశంస పత్రాలు పోలీస్ కమిషనర్ అందజేశారు.

## ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభించిన ఎర్రుపాలెం సర్పంచ్ నంద్రు అశ్విని



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** ఎర్రుపాలెంలో ఉచిత మెడికల్ క్యాంపు ను గ్రామ పంచాయతీ సర్పంచ్ నంద్రు అశ్వని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వైద్య సదుపాయాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని అనేక రకాల వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉచితంగా నిర్వహించబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుడేటి అంజమ్మ, నంద్రు శ్రీజ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశపోగు రోశయ్య, కందుకూరి మోహన్ బాబు, దుబాసి సామ్యూల్ బేతు స్నేహ ప్రభుత్వ మెడికల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కల్లూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఊపొందుకున్న ప్రచార జోరు.

**- భారీ ర్యాలీతో గడప గడపను సందర్శిస్తున్న ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు..**



**కల్లూరు, ఫిబ్రవరి 02: ప్రజా జ్యోతి :** కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రచారం జోరును పెంచింది. సోమవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు నాయకత్వంలో ప్రచారాన్ని పతాక స్థాయిలో ప్రారంభించారు. పట్టణంలోని కాంగ్రెస్ అభ్యర్థులు 5వ వార్డు శీలం కోటేశ్వరి, 7వ వార్డు మోహన్ నాయక్, 9వ వార్డ్ కళ్యాణపు కృష్ణకుమారి, 11 వ వార్డు ఎస్.కె ఉస్మాన్, 13వ వార్డు కుసునూరు లక్ష్మి, 15వ వార్డ్ యాస శ్రీకాంత్, 17వ వార్డు వేము విజయలక్ష్మి, 19వ వార్డు కంభంపాటి రాధా, 20వ వార్డు గుండ్ల పుల్లారావు, శాంతి నగర్, రామనగర్, అంబేద్కర్ నగర్, లోకవరం, అంబేద్కర్ నగర్ పుల్లయ్య బంజర, హనుమ తండా, గోపాలకుంట నందు మరియు పట్టణంలో 20 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిల విజయాన్ని ఆకాంక్షిస్తూ భారీ ర్యాలీలతో, హస్తం గుర్తులతో ఇంటింటి ప్రదర్శన జోరుగా ఊపు అందుకుంది. కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన పథకాలు, పేద ప్రజల్లో కి వెళ్లిన విధానం, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, డ్రైనేజ్ లకు, సిమెంటు రోడ్లకు కేటాయించ బడిన బడ్జెట్ (శంకుస్థాపన లు జరిగాయి, పనులు ప్రారంభం కానున్నాయి) వివరాలను ప్రజల్లోకి తీసుకెళుతూ, లబ్దిదారుల హర్షధ్వనాల మధ్య కాంగ్రెస్ శ్రేణులు గడప గడపను సందర్శిస్తూ ఆదరించండి అభివృద్ధి చేస్తామంటూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో 20 వార్డుల అభ్యర్థులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లోకల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గ్రామ నాయకులు, ఎన్ ఐ ఎస్ యు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న దోమందుల చిన్న ముత్తయ్య ట్రస్ట్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** మండల పరిధిలో నారాయణపురం గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు మరణించిన దొండపాటి అబ్రహం, దహన సంస్కారాల నిమిత్తం, ఆయన కుటుంబ సభ్యులకు దోమందుల చిన్న ముత్తయ్య ట్రస్టు వ్యవస్థాపకులు రాజుపాలెం మాజీ ఎంపీటీసీ ,మరియు తెలుగుదేశం పార్టీ ఎర్రుపాలెం, మండల అధ్యక్షులు దోమందుల సామేలు అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని, ,దోమందుల రవి చేతుల మీదుగా అబ్రహం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి కోగంటి సత్యనారాయణ, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి వేముల శ్రీనివాసరావు బొడ్డపాటి, బాబు గారు దొడ్డపాటీ వెంకటరత్నం, గొల్లమందల వెంకటేశ్వరావు గొల్లమందల, కృష్ణయ్య, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు